


ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి నల్గొండ జిల్లా

శనివారం 20-06-2026 | పేజీలు :08


## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

**మునుగోడు, జూన్ 19 (విజన్ ఆంధ్ర)**



మునుగోడు మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ ప్రైమరీ పాఠశాలలో శుక్రవారం రోజున ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీఈవో సుసింధర్ రావుకు ఘన స్వాగతం పలికారు, ఎంఈఓ తాళ్లమల్ల మల్లేశం, పాఠశాల హెడ్మాస్టర్, పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షం గౌడ్ హెచ్ఎం బాల ప్రసాద్ చేతుల మీదుగా విద్యార్థుల చేత అక్షరాభ్యాసం చేయించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యను అందించాలని సూచించారు, విద్యార్థులు చదువుకొని భవిష్యత్తులో ఉన్నత గొప్ప స్థాయికి ఎదగాలని అన్నారు, ఈ కార్యక్రమంలో.సర్పంచ్ పాలకూరి రమాదేవి, ఉపాధ్యాయలు, టీచర్లు,విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు, పాల్గొన్నారు.

### జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల

## కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**సూర్యాపేట, జూన్ 19 (విజన్ ఆంధ్ర)**



జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్, కంప్యూటర్ ల్యాబ్‌ను సందర్శించి, విద్యార్థులకు అందుతున్న డిజిటల్ విద్యపై ఉపాధ్యాయులను వివరాలు అడిగారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును తెలుసుకోవడానికి కిచెన్ షెడ్‌ను, పాఠశాలలోని టాయిలెట్లను తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు.అనంతరం పదవ తరగతి గదిలోకి వెళ్ళిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అక్కడ కాసేపు ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థిని, విద్యార్థులతో ముచ్చటించారు. (మిగతావార్త 2వ పేజీలో )

# నేడే నీట్ యూజీ-2026 రీ ఎగ్జామినేషన్

### జిల్లాలో 7 పరీక్షా కేంద్రాలు..
### పకడ్బందీగా ఏర్పాట్లు
### జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, జూన్ 19 (విజన్ ఆంధ్ర):**
ఈనెల 21న నిర్వహించనున్న నీట్ యూజీ- 2026 రీ ఎగ్జామినేషన్ ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో "నీట్ -2026 "రీ ఎగ్జామినేషన్ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆదేశాల మేరకు నీట్ యుజి- 2026 రీ ఎగ్జామినేషన్ ను ఈనెల 21 న మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5:15 వరకునిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. గతంలో నిర్వహించిన నీట్ తో పోలిస్తే ఈ విడత నిర్వహించనున్న నీట్ పరీక్షలో వచ్చిన మార్పులు తెలియజేస్తూ అభ్యర్థులకు ఈ విడత 15 నిమిషాలు అదనపు సమయం ఇచ్చారని, అలాగే దివ్యాంగులకు 65 నిమిషాలు అదనపు టైము ఇవ్వబడుతుందని అనగా 6.20 వరకు తెలిపారు. పరీక్షను పకడ్బందీగా నిర్వహించడంలో భాగంగా అన్ని సెంటర్లకు సిఆర్పిఎఫ్



బలగాలను కేటాయించారు. నల్గొండకు 15 మందిని కేటాయించగా, మొత్తం 7 కేంద్రాలు ఉండగా, కేంద్రానికి ఇద్దరు చొప్పున నియమించడం జరిగింది.నీట్ పరీక్ష రాసే అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ సూచనలు చేస్తూ అభ్యర్థులు ఒకరోజు ముందుగానే పరీక్ష కేంద్రానికి వెళ్లి వారి హాల్ టికెట్ నెంబర్ అన్ని వివరాలు చూసుకోవాలని తిరిగి నిర్వహిస్తున్న నీట్ పరీక్ష కొత్త అడ్మిట్ కార్డు ను డౌన్లోడ్ చేసుకోనిఅడ్మిట్ కార్డు తో పాటు, పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుందని చెప్పారు.పాత అడ్మిట్ కార్డు చెల్లదని అభ్యర్థులు అడ్మిట్ కార్డు తడిచిపోకుండా పారదర్శకంగా కనిపించే కవర్లో పెట్టుకుని రావాలని అధికారులకు సూచనలు చేశారు.పరీక్ష నిర్వహించే 21వ తేదీ జిల్లా కేంద్రంలోని అన్ని (మిగతావార్త 2వ పేజీలో )

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

### డాక్టర్లు నిరంతరం పేషేంట్లకు అందుబాటులో ఉండాలి
### వేగవంతంగా జనరల్ హాస్పిటల్ నూతన భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి
### సూర్యాపేట జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి, జూన్ 19 (విజన్ ఆంధ్ర):**
వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండి హాస్పిటల్ కు వచ్చే రోగులకు మెరుగైన చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. సూర్యాపేట జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ వార్డులు, ఇన్-పేషెంట్ మరియు అవుట్-పేషెంట్ విభాగాలను ఆయన స్వయంగా పరిశీలించారు. వార్డులలోని రోగులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రావణ్, ఆర్ఎమ్ఓ, వివిధ విభాగాల హెచ్.ఓ.డిలతో సమావేశమై, రోగుల కు అందుతున్న వైద్య సేవలపై ప్రత్యేకంగా చర్చించారు. జనవరి నెల నుండి మే నెల వరకు ఆసుపత్రికి దాదాపు 1,12,000 కంటే ఎక్కువ మంది అవుట్-పేషెంట్లకు, అలాగే 25,000 పైగా ఇన్-పేషెంట్లకు వైద్య సేవలు అందించినట్లు కలెక్టర్ తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ప్రోగ్రాం కింద ఆసుపత్రిలో మోకాలి మార్పిడి, ఇతర ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రేడియాలజీ, గైనకాలజీ విభాగాల సేవలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ముఖ్యంగా ఇక్కడి మాత శిశు కేంద్రంలో గైనకాలజీ విభాగం ఆధ్వర్యంలో ప్రసవాల సంఖ్య పెరిగినట్లు వెల్లడించారు. ఆసుపత్రికి వచ్చే రోగులందరికీ ఉచితంగా నాణ్యమైన వైద్యం తో పాటు, మందులను కూడా అందిస్తున్నామని స్పష్టం చేశారు.క్యాన్సర్



బాధితుల కోసం ఆసుపత్రిలో ప్రత్యేకంగా యూనిట్‌ను ఏర్పాటు చేసి, వారికి కీమోథెరపీతో పాటు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం దాదాపు 58 మంది క్యాన్సర్ రోగులు ఈ సేవల ద్వారా లబ్ధి పొందుతున్నారని ఆయన వివరించారు.ఆసుపత్రి ఆధునీకరణలో భాగంగా నూతనంగా నిర్మించిన మాతా శిశు సంరక్షణ బ్లాక్ భవన నిర్మాణం పూర్తయిందని, దానికి సంబంధించిన మిగిలిన ఎక్విప్‌మెంట్, ఇతర పనులను త్వరలోనే పూర్తి చేసి వినియోగంలోకి తెస్తామని ప్రకటించారు. అలాగే దీని పక్కనే నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నూతన ప్రధాన భవన పనులు కూడా చివరి దశకు చేరుకున్నాయని, వీటిని వేగవంతంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డిపార్ట్‌మెంట్ ఇంజనీర్లను ఆదేశించినట్లు తెలిపారు.ఆసుపత్రికి వచ్చే ఇన్-పేషెంట్లకు వైద్యంతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమం లో సూపరింటెండెంట్ శ్రవణ్ కుమార్, ఆర్ఎంఓ లు జనార్దన్, గీతా వాణి, ప్రశాంతి, డాక్టర్స్ మనీషా, సతీష్, ఉపేందర్ సింగ్, మునిసిపల్ కమీషనర్ హనుమంత్ రెడ్డి,మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అత్యాధునిక వైద్య సేవలతో క్యాన్సర్ రోగి ప్రాణాలను కాపాడినమలక్‌పేట్ యశోదా హాస్పిటల్ వైద్యబృందం

**మిర్యాలగూడ, జూన్ 19,( విజన్ ఆంధ్ర ):**




బ్లడ్ క్యాన్సర్ తో ప్రాణపాయ స్థితిలో ఉన్న మిర్యాలగూడ పట్టణానికి చెందిన యువకుడికీ అత్యాధునిక వైద్య సేవలు అందించి ప్రాణదానం చేశారు మలక్ పేట్ యశోద వైద్య బృందం. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటుచేసిన క్యాన్సర్ అవగాహన సదస్సులో యశోద ఆసుపత్రికి చెందిన ప్రముఖ అంకాలజిస్ట్ డాక్టర్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూఆక్యూట్ మైలోయిడ్ లుకీమియా అనేది రక్త క్యాన్సర్‌లో ఒక రకం. ఇది ఎముక మజ్జలో (బోన్ మారో ) ప్రారంభమవుతుంది, అక్కడ కొత్త రక్తకణాలు తయారవుతాయి. ఈ వ్యాధిలో, ఎముకమజ్జలో అసాధారణమైన తెల్ల రక్తకణాలు వేగంగా పెరిగి, ఆరోగ్యకరమైన కణాలను అణచివేస్తాయి. దీని వల్ల శరీరం తగినంత ఎర్ర రక్తకణాలు (ఆక్సిజన్‌ను మోసే కణాలు), ప్లేట్‌లెట్లు (రక్తస్రావాన్ని ఆపే కణాలు), మరియు ఆరోగ్యకరమైన తెల్ల రక్తకణాలు (ఇన్ఫెక్షన్లను ఎదుర్కొనే కణాలు) తయారుచేయ లేకపోతుంది. ఫలితంగా రోగి బలహీనత, పదేపదే జ్వరం, ఇన్ఫెక్షన్లు, రక్తస్రావం లేదా సులభంగా గాయాలు (మిగతావార్త 2వ పేజీలో )

## మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**నాగార్జునసాగర్ , జూన్19 (విజన్ ఆంధ్ర):**



కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కె బషీర్ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నందికొండ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులచే సమావేశం నిర్వహించారు. అనంతరం నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ స్వర్ణ మానస సమక్షంలో మున్సిపల్ కమిషనర్ సైదులుకు మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ కె. బషీర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీ ల లో పనిచేస్తున్న కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని,రెండో పిఆర్సి అమలు చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 26,000 వేతనం ఇవ్వాలని, కార్మికులందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,మున్సిపల్ పరిధిలో పనిచేసే కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు పక్కా ఇళ్లు,ఇళ్ల స్థలాలు పెండింగ్ లో ఉన్న పి ఎఫ్ వెంటనే చెల్లించాలని కోరారు .ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము మున్సిపల్ కార్మికుల యొక్క సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాలని లేని ఎడల రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ నెల22న జిల్లా కలెక్టరేట్ఎదుట జరిగే మున్సిపల్ కార్మికుల ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ మరియు ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నాగార్జునసాగర్ విభాగంశివ,వెంకట్రెడ్డి,వెంకటమ్మ,రవి,,లక్ష్మీదేవి,రామ్సాయి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో కుమార్తెను చేర్పించిన ఉప్పలపహాడ్ గ్రామ సర్పంచ్

**కేతపల్లి, జూన్ 19 (విజన్ ఆంధ్ర)**



ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ ఏర్పుల నాగరాజ్ యాదవ్ తమ కుమార్తె ఏర్పుల రియా ను కేతపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉప్పలపాడు నందు రెండో తరగతిలో మండల విద్యాధికారి బిక్షమయ్య ఆధ్వర్యంలో చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బిక్షమయ్య సర్పంచ్ ని అభినందిస్తూ మీలాగే మండల ప్రజా ప్రతినిధులు అందరూ ఏదో ఒక విధంగా ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేయాలని, అన్ని రకాల మౌలిక వసతులు మరియు అర్థమయ్యే రీతిలో బోధించే ఉపాధ్యాయులు ఉన్నారని, ఉప్పలపాడు గ్రామంలో ప్రీ ప్రైమరీ సెక్షన్ కూడా ప్రారంభమైంది. దీనికి మీ వంతు సహకారంగా బడిబాట కార్యక్రమంలో ఇప్పటికే 10 మంది విద్యార్థులు ప్రీ ప్రైమరీ లో చేర్పించడం అభినందనీయమని తెలియజేశారు. అలాగే ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అవ్వారి వేరోనిక ని మరియు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులందరినీ ప్రత్యేకంగా అభినందించి ప్రతి సంవత్సరం కూడా ఇలాగే కొనసాగాలని తెలియజేశారు. మా గ్రామంలోని ప్రభుత్వ బడికి నా వంతు సహకారం తప్పకుండా అందజేస్తాను – ఏర్పుల నాగరాజు యాదవ్ సర్పంచ్. ఉప్పలపాడు గ్రామం చిన్నదైనప్పటికీ ఇక్కడ ప్రభుత్వ బడి బలోపేతం కావాలన్నా ఆకాంక్షతో ప్రతి ఇంటికి తిరిగి విద్యార్థులు ప్రభుత్వ బడిలో చేరితే ప్రయోజనాలు ఏంటి అనేది వివరించి గ్రామస్తులు ప్రభుత్వ బడులలో చేర్పించే విధంగా నా వంతు సహకారం అందిస్తున్నాను. ప్రవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు అలాగే విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించే ఉపాధ్యాయులు ఉన్నారని వారి ద్వారా మన విద్యార్థులు తీర్చిదిద్దబడతారని ఆశిస్తున్నాను. ఈ కార్యక్రమంలో. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పి.రమేష్ , వనిత , సృజన , జీవిత , రవి నాయక్ జ౹వా కంచర్ల మహేందర్ పాల్గొనడం జరిగినది.

## గ్రంథాలయానికి ఎన్నారై చేయూత..

### - 50 వేల విలువైన టీవీ, వాటర్ ప్యూరిఫైయర్ అందజేత

**మునగాల, జూన్19 (విజన్ ఆంధ్ర):**



మునగాల మండలం బరాఖత్ గూడెం గ్రామానికి చెందిన ఎన్నారై ఉప్పల లక్ష్మీ నారాయణ రెడ్డి గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందించారు. గ్రామంలోని పౌర గ్రంథాలయానికి శుక్రవారం 50 వేల రూపాయల విలువైన టీవీ, వాటర్ ప్యూరిఫైయర్ను వారి తాత ఉప్పుల హనుమారెడ్డి, తండ్రి ఉప్పుల నర్సిరెడ్డి ల జ్ఞాపకార్థం గా తన అన్న ఉప్పుల యాదగిరి రెడ్డి చేతుల మీదగా అందజేసి గ్రామ ప్రజల ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు జెట్టి వీరారెడ్డి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి గ్రంథాలయాల పాత్ర ఎంతో ముఖ్యమని, ఇలాంటి సదుపాయాలు అందించడం వల్ల గ్రామ విద్యార్థులకు, యువతకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. టీవీ ద్వారా విద్యా కార్యక్రమాలు, సమాచార కార్యక్రమాలు వీక్షించేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. అలాగే, వాటర్ ప్యూరిఫైయర్ ఏర్పాటు వల్ల గ్రంథాలయానికి వచ్చే వారికి శుభ్రమైన తాగునీరు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ముందుకు వచ్చి సహాయం చేసిన ఎన్నారై లక్ష్మీ నారాయణ రెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బోళ్ల ప్రతాప్ రెడ్డి, ఉప్పుల యాదగిరి రెడ్డి, మోహన్ రెడ్డి, ఏనుగుల రమేష్, శంకర్ రావు, అక్బర్, పాషా, కలామ్, తదితరులు పాల్గొన్నారు.

## యాప్ ద్వారా నేడు యూరియా పంపిణీకి సిద్ధం

### అందుబాటులో 2,442 బస్తాలు: వ్యవసాయ అధికారి రాజు

**మునగాల, జూన్ 19 (విజన్ ఆంధ్ర)**



మునగాల మండలంలో రైతులకు అవసరమైన యూరియా ఎరువుల పంపిణీకి వ్యవసాయ శాఖ నేడు యాప్ ధ్వరా పారదర్శకంగా పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి రాజు తెలిపారు. మండల పరిధిలో మొత్తం 2,442 బస్తాల యూరియా అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. రైతులు ముందుగా నమోదు చేసుకున్న వివరాల ఆధారంగా, క్రమబద్ధంగా యాప్ ద్వారా ఎరువులు అందజేయబడతాయని చెప్పారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు సమయానికి ఎరువులు అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతులు తమ ఆధార్, రిజిస్ట్రేషన్ వివరాలతో యాప్ ద్వారా ఎరువులు పొందాలని వ్యవసాయ అధికారి రాజు రైతులకు విజ్ఞప్తి చేశారు. యూరియా యాప్ లో ఇబ్బందులు ఉంటే రైతులు తమ క్లస్టర్ పరిధిలోని ఏఈఓ లను సంప్రదించాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో వలస కూలీ మృతి

**చిట్యాల, జూన్ 19 (విజన్ ఆంధ్ర):**

హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై చిట్యాల మండలం వెలిమినేడు శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో అస్సాం రాష్ట్రానికి చెందిన వలస కూలీ చెరబహదూర్ (47) మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనపై చిట్యాల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అస్సాం రాష్ట్రం నాగోల్ ప్రాంతంలోని బలిజారి జపనాల్కు చెందిన చెరబహదూర్, ప్రస్తుతం చిట్యాల మండలం పిట్టంపల్లిలో నివాసం ఉంటూ స్థానిక శ్రీ పైప్స్ అండ్ ఇన్ఫ్రా కంపెనీలో కూలీగా పనిచేస్తున్నారు. ఆదివారం రాత్రి ఆయన తన ద్విచక్ర వాహనంపై వెలిమినేడు నుండి పిట్టంపల్లికి వెళ్తుండగా, మార్గమధ్యలో సెవెంటీ కం కంపెనీ వద్ద బైక్ అదుపు తప్పి కింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం నార్కట్పల్లిలోని కామినేని ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం సాయంత్రం చెరబహదూర్ మృతి చెందారు. ఈ ఘటనపై మృతుడి సోదరుడు అంబహదూర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిట్యాల ఎస్ఐ రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## నేడే నీట్ యూజీ-2026 రీ ఎగ్జామినేషన్

జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచాలని వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలని, ప్రతి కేంద్రం వద్ద తనిఖీ జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన సీసీ కెమెరాలు ,జామర్లు అన్ని ఏర్పాట్లను ముందే చేయాలని సూచించారు. నల్గొండ జిల్లాలో 7 కేంద్రాలలో పరీక్ష నిర్వహించడం జరుగుతున్నదని 4 రూట్లను ఏర్పాటు చేసి ప్రతిరూట్ కు సెక్టోరియల్ మెజిస్ట్రేట్ కూడా ఉంటారని తెలిపారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పరీక్ష నిర్వహణలో ఉన్న సీరియస్ ను దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికా రులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర స్థాయి నుండి కేంద్ర స్థాయి వరకు ప్రతి కేంద్రం పైన ప్రత్యేక పర్యవేక్షణ చేయడం జరుగుతుందని. ఇదివరకే నీట్ కు సంబంధించిన మెటీరియల్ ,అంతటిని ఆయా కేంద్రాలకు చేరుకునే విధంగా జిల్లాకు రావడం జరిగిందన్నారు. సంబంధిత తహసిల్దారులు ముఖ్యంగా నల్గొండ , నార్కెట్ పల్లి తహసిల్దార్లు ఆయా కేంద్రాలకు కేటాయించిన సర్కిల్ ఇన్స్పెక్టర్లు ముందుగానే కేంద్రాలను సందర్శించి పరీక్ష రోజున పరీక్ష కేంద్రం లో బయట ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్టీసీ ద్వారా పరీక్ష కేంద్రాలకు బస్సులు ఏర్పాటు చేయాలని. ఈ విషయాన్ని ముందుగానే అభ్యర్థులందరికీతెలిసేల చేసి ముఖ్యంగా ఈ విడత నీట్ పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి చార్జీలు లేకుండా ప్రభుత్వం బస్సు సౌకర్యాన్ని కల్పించనుందిన్నారు. అభ్యర్థితో పాటు, వచ్చే తల్లిదండ్రులు, లేదా సంరక్షకులు చార్జీలు యధావిధిగా చెల్లించవలసి ఉంటుందన్నారు. ఆర్టీసీ ద్వారా బస్సులు ఏర్పాటు చేసినప్పటికీ ఆర్టీవో ఆయా పరీక్ష కేంద్రాలకు వెళ్లేలా ఆటోలు కూడా ఏర్పాటు చేయాలని, డిపో మేనేజర్లు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. మధ్యాహ్నం 1:30 తర్వాత ఎట్టి పరిస్థితులలో పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులను అనుమతించడం జరిగిందని పరీక్ష కేంద్రం వెలుపల అభ్యర్థులు పాటించవలసిన సూచనలపై ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటన జరిగితే తక్షణమేతెలియజేయాలని చెప్పారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్ఓ దశరథ్, జిల్లా విద్యాశాఖ అధికారి పి. సుసింధర్ రావు ,నీట్ ఎగ్జామినేషన్ కన్వీనర్, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, డిఎస్పి శివరామిరెడ్డి హాజరయ్యారు.

## అత్యాధునిక వైద్య సేవలతో క్యాన్సర్ రోగి ప్రాణాలను కాపాడినమలక్‌పేట్ యశోదా హాస్పిటల్ వైద్యబృందం

కావడం వంటి సమస్యలను ఎదుర్కొంటారన్నారు. ఇది చాలా వేగంగా కొన్ని రోజులు లేదా వారాల్లోనే ప్రాణాపాయకర స్థితికి చేరుతుంది. చికిత్స ఆలస్యం అయితే, ఈ అసాధారణ కణాలు రక్తం ద్వారా ఇతర అవయవాలకు వ్యాపించి, తీవ్రమైన ఇన్ఫెక్షన్లు, నియంత్రించలేని రక్తస్రావం, లేదా అవయవ వైఫల్యం కలిగించవచ్చున్నారు. అందుకే వైద్యులు తక్షణ నిర్ధారణ మరియు దూకుడైన కీమోథెరపీని అత్యవసరంగా సూచిస్తారన్నారు. మిర్యాలగూడకు చెందిన 34 సంవత్సరాల యువకుడిని, అత్యంత ప్రమాదకరమైన పరిస్థితిలో యశోదా హాస్పిటల్, మలక్‌పేట్‌కి తీసుకువచ్చారని, రెండు నెలలుగా ఆయనకు పదేపదే జ్వరం, దగ్గు, తీవ్రమైన బలహీనతలు కనిపించాయి. తరువాత పరిస్థితి మరింత క్లిష్టమై, తీవ్రమైన విరేచనాలతో ఆసుపత్రికి చేరేసరికి ఆయన పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉంది. తినలేని స్థితి, తీవ్రమైన బలహీనత, రక్తస్రావంతో ప్రమాదకర పరిస్థితులలో రాగా యశోదా హాస్పిటల్, మలక్‌పేట్‌లోని నిపుణులైన ఆంకాలజీ బృందం సకాలంలో స్పందించి కీలక నిర్ణయాలు తీసుకుంది. రోగిని ద్రవాలు, యాంటీబయోటిక్స్, రక్త మార్పిడి ద్వారా స్థిరపరిచిన తర్వాత, క్యాన్సర్ కణాలను నాశనం చేయడానికి ఇండక్షన్ కీమోథెరపీ ప్రారంభించారు. సకాలంలో చేసిన ఈ చర్యల వల్ల రోగి పరిస్థితి మరింత దిగజారకుండా నివారించగలిగారన్నారు. ఫెబ్రైల్ న్యూట్రోపీనియా, థ్రాంబోసైటోపీనియా వంటి క్లిష్టతలు ఉన్నప్పటికీ, వైద్యుల నిరంతర పర్యవేక్షణ వల్ల ఇన్ఫెక్షన్లునియంత్రించబడ్డాయన్నారు. ఈ కేసు ద్వారా యశోదా హాస్పిటల్, మలక్‌పేట్‌లో అందుబాటులో ఉన్న అత్యాధునిక ఆంకాలజీ సదుపాయాలు, నిపుణులైన వైద్య బృందం ఏ ఎం ఎల్ వంటి క్లిష్టమైన కేసులను కూడా విజయవంతంగా నిర్వహించగల సామర్థ్యం యశోదా ఆసుపత్రులకు ఉందని యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాసరెడ్డి, మరియు అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర,ఎ. వాసుకిరణ్ రెడ్డి లు ఉన్నారు.

## జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

వారి చదువుల తీరును, భవిష్యత్తు లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల భాషా నైపుణ్యాలను పరీక్షించడానికి స్వయంగా వారి చేత తెలుగు టెక్స్ట్ బుక్ చదివించారు. స్పష్టమైన ఉచ్చారణతో చదివిన విద్యార్థులను ఆయన అభినందించారు. పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని, పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ప్రధానోపాధ్యాయురాలు పద్మ పాల్గొన్నారు.

## భారతదేశ భవిష్యత్తుకు మార్గదర్శి, రాహుల్ గాంధీ..

సూర్యాపేట, జూన్ 19 (విజన్ ఆంధ్ర)



భారతదేశ భవిష్యత్తుకు మార్గదర్శిగా,యువతకు ఆశాకిరణంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నిలిచారని ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు కరిముల్లా బేగ్ జావిద్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించి బర్త్ డే కేకు కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. అనంతరం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో పేదలకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పన్నెండు సంవత్సరాలుగా దేశంలో కొనసాగుతున్న పాలనలో మధ్యతరగతి ప్రజల జీవితం కష్టాల్లోకి నెట్టబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ఆర్థిక పరిస్థితి బలహీనపడిందని, నిరుద్యోగం పెరిగిందని, సామాన్య ప్రజలపై భారం ఎక్కువైందని పేర్కొన్నారు. విదేశీ అప్పులు పెరిగి దేశ ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరిగిందని కూడా అభిప్రాయపడ్డారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో దేశానికి దిశానిర్దేశం చేసే నాయకుడిగా రాహుల్ గాంధీ ఎదిగారని వారు పేర్కొన్నారు. పదవుల కోసం కాకుండా ప్రజల కోసం రాజకీయాలు చేయాలని భావించే అరుదైన నాయకుడు ఆయన అని కొనియాడారు. రెండు సార్లు ప్రధానమంత్రి అయ్యే అవకాశాలు వచ్చినప్పటికీ, వారి వ్యక్తిగత ఆశయాల కంటే పార్టీ, దేశ ప్రయోజనాలను ముందుకు ఉంచారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, డిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు తిరు మల ప్రగడ అనురాధ కిషన్ రావు,మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా,టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకిలం రాజేశ్వరరావు, కుమ్మరికుంట్ల వేణు, డిసిసి కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, కౌన్సిలర్లు నాగుల వాసు,వెలుగు వెంకన్న,నిమ్మల కీర్తి లవన్, పోలగాని బాలు గౌడ్,బైరు దుర్గయ్య, రుద్రంగి రవి,భూక్యా మహేష్, పిడమర్తి డిఆర్, అన్నమయ్య రాము, సాజిత్ ఖాన్, పాల్గొన్నారు.

## శ్రీకాంత్ కుటుంబానికి చేయూతగా రూ.57 వేల ఆర్థిక సాయం

చింతపల్లి, జూన్ 19 (విజన్ ఆంధ్ర):



తోటి ఉద్యోగి కుటుంబం కష్టకాలంలో ఒంటరిగా ఉండకూడదనే భావనతో చింతపల్లి మండల పంచాయతీ కార్యదర్శులు, బ్లడ్ డోనర్స్ లైఫ్ సేవర్ ఫౌండేషన్ సభ్యులు కలిసి శ్రీకాంత్ కుటుంబానికి రూ.57 వేల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. చింతపల్లి మండల పంచాయతీ కార్యదర్శి మల్లేపల్లి రాజు గారి కజిన్ బ్రదర్ శ్రీకాంత్ ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న మండల పంచాయతీ కార్యదర్శులు దశదినకర్మ కార్యక్రమానికి హాజరై తమ వంతు సహాయంగా రూ.22 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడు, జిల్లా పంచాయతీ కార్యదర్శుల గౌరవాధ్యక్షుడు మురళీమోహన్ మాట్లాడుతూ కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అదేవిధంగా బ్లడ్ డోనర్స్ లైఫ్ సేవర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సభ్యులు సునీల్, సుకిందర్, మనోహర్ తదితరులు కలిసి రూ.35 వేల ఆర్థిక సహాయాన్ని శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు అందజేశారు. తోటి ఉద్యోగి కుటుంబానికి అందరూ కలిసికట్టుగా చేయూతనివ్వడం అభినందనీయమని గ్రామస్తులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అనాజిపురం గ్రామ సర్పంచ్ అనిత--మొగిలయ్య, మనోహర్, నరసింహ, రమేష్, సైదులు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడులకు హాజరైన ప్రభుత్వ విప్

కేతేపల్లి, జూన్ 19 (విజన్ ఆంధ్ర )



కేతేపల్లి మండల కేంద్రంలో భావి భారత ప్రధాని, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలకు ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కేతేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. మొక్కలు మన జీవితానికి ఎంతో అవసరం. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి దాన్ని సంరక్షించాలి అని సూచించారు. అలాగే విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే , విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థులకు నాణ్యమైనవిద్యఅందించేందుకు ప్రభుత్వం కట్టుబడిఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో . నకిరేకల్ మార్కెట్ చైర్మన్ గుత్త మంజుల మాధవరెడ్డి సర్పంచ్ జాన్ రెడ్డి ఉప సర్పంచ్ సతీష్ ఎంపీడీవో నాగలక్ష్మి ఎమ్మార్వో రమాదేవి ఎస్సై సతీష్ ఎంఈఓ బిక్షమయ్య ఏవో పురుషోత్తం ఏపీడి ముస్కన్ ఏపీఓ రమణయ్య ఏపీఎం మల్లేష్ పంచాయతీ కార్యదర్శి నరేష్ అసిస్టెంట్ టి ఏ సురేందర్ అధికారులు ప్రజాప్రతినిధులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాల పంపిణీ

మునగాల, జూన్19 (విజన్ ఆంధ్ర)



మునగాల మండల పరిధిలోని బరాఖత్ గూడెం అవసా గ్రామమైన శ్రీనివాస్ నగర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో ఆశాజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి పీడతల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థు లకు స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై మరింత దృష్టి పెట్టాలని, ఇలాంటి సేవా కార్యక్రమాలు వారికి ప్రోత్సాహాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. ఆశాజ్యోతి ఫౌండేషన్ గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఫౌండేషన్ సభ్యులు సుధాకర్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయం చేయడం తమ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ బిక్షం ,ఉపాధ్యాయులు, విక్రమ్ రెడ్డి, మధుబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిండి రిజర్వాయర్ నుంచి ఆయకట్టుకు నీటి విడుదల

దేవరకొండ, జూన్ 19 (విజన్ ఆంధ్ర):



రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తుందని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం ఖరీఫ్ ను దృష్టిలో ఉంచుకుని రైతులకు సకాలంలో సాగునీరు అందించాలనే లక్ష్యంతో డిండి రిజర్వాయర్ నుండి ఆయకట్టుకు ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ డిండి రిజర్వాయర్ నుంచి విడుదల చేసిన నీటితో డిండి మండల పరిధిలోని ఆయకట్టు ప్రాంతాల్లో సుమారు 20 వేల ఎకరాల్లో వరి సాగు జరగనున్నట్లు తెలిపారు. సాగునీరు అందుబాటులోకి రావడంతో రైతులు వానాకాలం పంటల సాగుకు సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇరిగేషన్ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి నీటి పంపిణీ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు నీటిని సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడు లు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం

నకిరేకల్ జూన్ 19 (విజన్ ఆంధ్ర ):



నల్లగొండ జిల్లా నకిరేకల్ మండల కేంద్రంలోని స్థానిక సువర్ణ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమం మరియు ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై బూత్ స్థాయి పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ హాజరై పార్టీ భవిష్యత్ కార్యాచరణ, సభ్యత్వ నమోదు లక్ష్యాలు మరియు బూత్ స్థాయి బలోపేతంపై మార్గనిర్దేశనం చేశారు. నియోజకవర్గంలోని వివిధ బూత్‌ల నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశానికి తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ గారు, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్ , నకిరేకల్ నియోజకవర్గ సభ్యత్వ నమోదు కార్యక్రమ ఇన్‌చార్జి గుజ్జ దీపికా -యోగేంద్ర , మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు రాష్ట్ర నాయకులు ప్రసన్న రాజు మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీటీసీలు ధనలక్ష్మి, బలరాం పాల్గొన్నారు.

## 2029 లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలి



వలిగొండ, జూన్ 19 (విజన్ ఆంధ్ర): దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం రాహుల్ గాంధీది అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని సహదేవ్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో రాజీవ్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ శ్రేణుల నడుమ కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా సహదేవ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు సామాజిక న్యాయం అందించేందుకు రాహుల్ గాంధీ నిబద్ధతతో ముందుకు సాగుతున్నారని అన్నారు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం 2029 లో ప్రధానిగా చూడాలనేది ప్రజల ఆకాంక్ష అని భవిష్యత్తులో ఇది సాకారం అవుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి స్థానిక సర్పంచ్ కుంభం వెంకటపాపిరెడ్డి ఉప సర్పంచ్ మల్లు మాధవి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పోలేపాక జానకిరాములు నాయకులు చెరుకు శివయ్య గౌడ్ అయిటిపాముల రవీంద్ర కొండూరు సాయి బొడిగె సాయిలు చిలుగురి సత్తిరెడ్డి బత్తిని వరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రహీంఖాన్ గూడలో బడిబాట

బీబీనగర్, జూన్ 19 (విజన్ ఆంధ్ర)




రహీంఖాన్‌గూడ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు విజయ రాణి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట(మన ఊరు-మనబడి) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ నవ్వ శృతి అరవింద్ హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ బడిఈడు పిల్లల్ని బడిలో చేర్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ద్వారా విద్యార్థులకు విద్య నందిస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలలో సకలసదుపాయాలు కల్పిస్తున్నారు. కావున మన గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క విద్యార్థి 1 నుండి 5వ తరగతి వరకు చదివే విద్యార్థులు అడ్మిషన్లు పొందగలరు. ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అని నినాదంతో గ్రామం మొత్తం విద్యార్థులు మరియు ప్రజా ప్రతినిధులు ర్యాలీగా తిరిగారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మంచాల ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి జి. రామకిషన్, వార్డు సభ్యులు పంజాల రజిత-వెంకటేష్ గౌడ్, కడమంచి నిర్మల నరసింహ, ఎలిమినేటి శంకర్ రెడ్డి, మంచాల రేణుక -రమేష్, గ్రామస్థాయి ఉద్యోగులు మంచాల బాలమణి, పిట్ట సుజాత, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ జూన్ 19 (విజన్ ఆంధ్ర ):



వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం "హరిత తెలంగాణ" లక్ష్యంగా విస్తృతంగా మొక్కల పెంపకం చేపడుతోందని తెలిపారు. గ్రామాలు, పట్టణాలు పచ్చదనంతో కళకళలాడేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. వనమహోత్సవం వంటి కార్యక్రమాల ద్వారా కోట్లాది మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, భూగర్భ జలాల తగ్గుదల వంటి సమస్యలను అధిగమించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎమ్మెల్యే గారు సూచించారు. మొక్కలు మనిషి మనుగడకు ఆధారం అని, భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే పచ్చదనం పెంపు అత్యంత అవసరమని అన్నారు.అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలను నాటి వాటికి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల పాక్స్ చైర్మన్ వెంకటేశ్వర రావు ఆసుపత్రి సిబ్బంది,పాల్గొన్నారు.

## ఎలిమినేటి శాంతమ్మకు నివాళులు

బీబీనగర్, జూన్ 19 (విజన్ ఆంధ్ర):



బీబీనగర్ మండల పరిధిలోని మహాదేవపూర్ గ్రామానికి చెందిన ఎలిమినేటి స్వామి రెడ్డి నానమ్మ ఎలిమినేటి శాంతమ్మ దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,పొట్టోల శ్యామ్ గౌడ్.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,మహాదేవపురం గ్రామ సర్పంచ్ దండెం అనిత ప్రభాకర్,నాయకులు పకీర్ కొండల్ రెడ్డి,మెట్టు మోహన్ రెడ్డి,కందడి శివారెడ్డి,కాసుల రఘునందన్,సంజీవ రెడ్డి,భాస్కర్ రెడ్డి,ఆకుల శ్రీనివాస్,కర్ణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపురం,జూన్ 19 విజన్ ఆంధ్ర:



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి,మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,వార్డు సభ్యులు సూరపల్లి వెంకటేష్, బల్లూరి శివ సాగర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచకొండ రమేష్ బాబు, చిలుకూరి శ్రీనివాస్, గునిగంటి రాజు గౌడ్, రేవనపల్లి గోపాల్,బద్దుల యాదగిరి యాదవ్, మారగోని శంకర్ గౌడ్, సుర్వి శంకర్ గౌడ్,వలిగొండ మాధవులు, వడ్డేపల్లి శివప్రసాద్, యువజన కాంగ్రెస్ నాయకులు బానోతు కిరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బెడదకు కొండముచ్చుతో చెక్

మునగాల, జూన్19 (విజన్ ఆంధ్ర)



మునగాల గ్రామంలో కోతుల బెడద రోజురోజుకీ పెరుగుతుండటంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోతులు ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలు పాడుచేయడం, చిన్నారులను, ముసలి వాళ్లను భయపెట్టడం వంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయి. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు మునగాల సర్పంచ్ నల్లపాటి ప్రమీలశ్రీనివాస్ వినూత్న ఆలోచనతో ముందుకొచ్చారు.గ్రామంలో కోతులను తరిమేందుకు కొండ ముచ్చు ను వినియోగించే ప్రత్యేక కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. కొండముచ్చు సహజంగా భయంకరంగా ఉండటంతో, అది కనిపించ గానే కోతులు ఆ ప్రాంతాన్ని విడిచి వెళ్లిపోతాయి. ఈ పద్ధతిని కొన్ని ప్రాంతాల్లో విజయవంతంగా అమలు చేస్తున్న నేపథ్యంలో, మున గాలలో కూడా ఈ ప్రయోగాన్ని చేపట్టారు.సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కొండ ముచ్చు ను తీసుకువచ్చి గ్రామంలో తిరిగిస్తూ కోతులను తరిమే కార్యక్రమం కొనసాగుతోంది.ఈచర్యతో గ్రామంలో కోతులసంచారం గణనీయంగా తగ్గుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థులు ఈ వినూత్న చర్యపై సంతోషం వ్యక్తం చేస్తూ, "ఇంతకాలంగా కోతుల వల్ల తీవ్ర ఇబ్బందులు పడ్డాం. ఇప్పుడు కొండముచ్చుతో సమస్యకు పరిష్కారం దొరికింది" అని అనుకుంటున్నారు.ఈవినూత్న ప్రయత్నంతో కోతుల బెడద తగ్గితే ఇతర గ్రామాల్లో కూడా ఈ విధానం అమలు చేసే అవకాశం ఉంది.

## అంగన్వాడి విద్యార్థులకు యూనిఫాం అందజేత

చిట్యాల, జూన్ 19(విజన్ ఆంధ్ర):



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలు రెండు, ఐదు లలో 3 నుండి 5 సంవత్సరాల పిల్లలకు ప్రభుత్వం తరపున ఉచిత యూని ఫాంలను గ్రామ ఉపసర్పంచ్ అంతటి స్వప్న సత్తయ్య గౌడ్ పంపిణీ చేసి మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రంలో ఆటపాటల ద్వారా పూర్వ ప్రాథమిక విద్యను అభ్యసించాలని, చిన్న వయసు నుంచే పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో దోహదం చేస్తుందని పేర్కొన్నారు. కాబట్టి 3 నుండి 6 సంవత్సరాల వయసు గల పిల్లలను క్రమం తప్పకుండా ప్రతిరోజు అంగన్‌వాడీ కేంద్రాలకు పంపి, వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలని తల్లిదండ్రులను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు మెంబర్ ఆరూరి సునిత, అంగన్‌వాడీ టీచర్లు ఎం. అంజలి, యు. ధనలక్ష్మి, ఆయాలు లక్ష్మమ్మ, గా. రేణుక పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాలను శాస్త్రీయంగా సవరించి వెంటనే అమలు చేయాలి

బీబీనగర్, జూన్ 19 (విజన్ ఆంధ్ర):



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాలను శాస్త్రీయంగా సవరించి వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున బీబీనగర్ లో జరిగిన సిఐటియు మండల కమిటీ సమావేశంలో పాల్గొని చంద్రారెడ్డి మాట్లాడుతూ 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్న సమయంలో 2005 నుండి 2012 మధ్యకాలంలో వేతన సవరణ జరిగిందని అప్పటి నుండి ఇప్పటివరకు వేతన సవరణ జరగకపోవడంతో షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ లో పనిచేస్తున్న కార్మికులు తీవ్రమైన నష్టానికి గురయ్యారని అన్నారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ చెప్పిన విధంగా కాకుండా మే 30న రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెం.6 ను తెచ్చి జూన్ 1 నుండి అమలులోకి వస్తుందని ప్రకటించిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించి కార్మికులకు తీరని అన్యాయం చేసిందన్నారు.కార్మికులను నాలుగు కేటగిరీలుగా విభజించి పెరిగిన ధరలను పరిగణలోకి తీసుకోకుండా వేతనాలు పెంచుతూ ఒక్కో కేటగిరికి ఒక్కో విధంగా గతంలో ఉన్నట్లు విడిఏ ను ప్రకటించకుండా అన్ని కేటగిరీలకు కలిపి ఒకే రకమైన విడిఏ ప్రకటించడం కార్మికులను మోసం చేయడమే అవుతుందని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్లు,మున్సిపాలిటీలు,గ్రామీణ ప్రాంతాలను జోన్లుగా విభజించి అన్ స్కిల్డ్ కార్మికులకు 14,000/-, 15,000/-, 16,000/- వేతనం నిర్ణయించిందన్నారు.గత ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చి గెజిట్ చేయకుండా అన్ స్కిల్డ్ కార్మికుడికి 18,019/- నిర్ణయించిందని గుర్తుచేశారు. ఏదో పెంచినమా అంటే పెంచినట్టుగా రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు.వెంటనే శాస్త్రీయంగా సవరించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.మండలంలోని పరిశ్రమల యాజమాన్యాలు తక్షణమే పెరిగిన వేతనాలను అమలు చేస్తూ ఇఎస్ఐ,పిఎఫ్,బోనస్,8 గంటల పని, ఓటి ఇతర చట్టబద్ధమైన సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశానికి పద్మ అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొట్ట యాదమ్మ,మండల కన్వీనర్ బందారు శ్రవణ్ కుమార్,నాయకులు సిలివేరు రమేష్,తొర్రి యాదగిరి,నాశబోయిన నరసింహ,సుజాత, సరస్వతి,విశాల,గోవింద్,వెంకటేష్,లక్ష్మీనరసింహ,వెంకటమ్మ పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..

సూర్యాపేట, జూన్ 19 (విజన్ ఆంధ్ర)



ఐఎన్‌టీయూసీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఆలకుంట్ల బాలకృష్ణ ఆధ్వర్యంలో లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అనాథ ఆశ్రమంలో నిరుపేదలకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆలకుంట్ల బాలకృష్ణ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ దేశంలో సామాజిక న్యాయం, యువత అభ్యున్నతి, పేదల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న ఆయనకు మరింత ఆయురారోగ్యాలు కలిగి, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి సూర్యాపేట జిల్లా జనరల్ సెక్రెటరీ బూరుగుల వెంకన్న, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రచార కార్యదర్శి చక్కయ్య గౌడ్, నాగారం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పంది శ్రీనివాస్, ఐ ఎన్ టి యు సి సూర్యాపేట జిల్లా సోషల్ మీడియా శివరాత్రి గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**నకిరేకల్ జూన్ 19(విజన్ ఆంధ్ర ):**



భావి భారత ప్రధాని, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా నకిరేకల్ పట్టణ మెయిన్ సెంటర్‌లో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, దేశ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న యువ నాయకుడు రాహుల్ గాంధీ గారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయం అని కొనియాడారు.అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన, మహిళా విభాగం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : ఎమ్మెల్యే వేముల

**చిట్యాల, జూన్ 19 (విజన్ ఆంధ్ర):**



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో వనమహోత్సవం,రూ.20 లక్షల వ్యయంతో అస్పిరేషనల్ టాయిలెట్ నిర్మాణంకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ప్రజలకు సూచించారు."భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించాలంటే పచ్చదనం పెంపు అత్యంత అవసరం. ప్రభుత్వం చేపడుతున్న హరిత కార్యక్రమాలను ప్రజలు అందరూ కలిసి విజయవంతం చేయాలి" అని ఎమ్మెల్యే వీరేశం అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, పారిశుద్ధ్యం మరియు పచ్చదనం పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది.చిట్యాల పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిద్దేందుకు మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్,ఎమ్మార్వో విజయ్ కుమార్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మీ సైదులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ,నాయకులు నర్రా మోహన్ రెడ్డి,పాటి మాధవ రెడ్డి, ఎద్దులపూరి కృష్ణ, బొబ్బలి రాంరెడ్డి, అమరోజు మదన్, కోసనం అశోక్,మెట్టు మనోహర్,కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులుపాల్గొన్నారు.

## ఎరువుల షాపులు తనిఖీ

**మునుగోడు, జూన్19 (విజన్ ఆంధ్ర)**



మునుగోడు మండల పరిధిలోని పలివెల,ఊకోండి, గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి ఎస్. పద్మజ శుక్రవారం రోజున డీలరు షాపులను తనిఖీ చేసి పర్యవేక్షించారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ. రైతులందరూ కూడా రైతు రిజిస్ట్రీ/ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని,మొబైల్ నెంబర్ అప్డేషన్ చేయించుకోవాలని సూచించారు,యూరియా బుకింగ్ 20వ తారీకున పడే పీఎం కిసాన్ డబ్బులు పడాలంటే కావున అందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ మీసేవలో గాని, మీ ఏఈఓ లకు ఫోన్లో గాని, ప్రతిక్షంగా గాని కలిసి చేయించుకోగలరు అని తెలిపారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్యాపేట జూన్ 19:(విజన్ ఆంధ్ర)**



ఐఎన్‌టీయూసీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఆలకుంట్ల బాలకృష్ణ ఆధ్వర్యంలో లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుక లను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అనాథ ఆశ్రమంలో నిరుపేదలకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆలకుంట్ల బాలకృష్ణ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ దేశంలో సామాజిక న్యాయం, యువత అభ్యున్నతి, పేదల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న నాయ కుడని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచే స్తున్న ఆయనకు మరింత ఆయురారోగ్యాలు కలిగి, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి సూర్యాపేట జిల్లా జనరల్ సెక్రెటరీ బూరుగుల వెంకన్న, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రచార కార్యదర్శి చక్కయ్య గౌడ్, నాగారం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పంది శ్రీనివాస్, ఐ ఎన్ టి యు సి సూర్యాపేట జిల్లా సోషల్ మీడియా శివరాత్రి గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి:జిట్టా నగేష్

**చిట్యాల, జూన్ 19 (విజన్ ఆంధ్ర):**



మున్సిపాలిటీ పరిధిలోని వివిధ రంగాలలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులుగా పని చేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ మేరకు జరిపే దీక్షలు శుక్రవారం రెండో రోజుకు చేరాయి.ఈ సందర్భంగా చిట్యాల లో సిఐటియు ఆధ్వర్యంలో జరిగే దీక్షలకు నగేష్ మద్దతు తెలిపారు.మున్సిపల్ కార్మికుల సేవలకు గుర్తింపుగా డబుల్ బెడ్ రూం ఇండ్లు,ఇళ్ళ స్థలాల పంపిణీ లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో కెవిపియస్ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు బాబురావు, యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాల లక్ష్మయ్య, జిల్లా కమిటీ సభ్యులు జనపాల జ్యోతి, నాయకులు జడల నర్సింహ, వెంకటేష్, నరేష్ పద్మ,యమున,అండాలు, కిషన్, సైదులు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగుల పంపిణీ

**నడిగూడెం, జూన్ 19 ( విజన్ ఆంధ్ర ):**



మండల పరిధిలోని రామాపురం గ్రామ హరిజనవాడలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఆశాజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. గోపయ్య మాట్లాడుతూ, పేద విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించి ప్రోత్సహిస్తున్న ఆశాజ్యోతి ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. పాఠశాలకు అందిస్తున్న సహకారానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఆశాజ్యోతి ఫౌండేషన్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ శాఖ కమిటీలు ఎంపిక

**మునుగోడు, జూన్19 (విజన్ ఆంధ్ర)**



మునుగోడు మండల పరిధిలోని పలివెల గ్రామంలో గురువారం రోజున ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ శాఖ కమిటీలు ఎంపిక చేశారు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా ఆనగంటి కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు ఆధ్వర్యంలో ఎన్నుకు న్నారు, ఈ కార్యక్రమంలో. ఉపసర్పంచి సునీత సైదులు, జిల్లా నాయకులు చెరుకుపల్లి వెంకన్న, మాజీ సర్పంచి చెరుకు పద్మ, జనార్దన్, గోసుకొండ శంకర్,మాజీ అధ్యక్షులు బొసరాజు యాదగిరి,పాలకేంద్రం చైర్మన్ గోసు కొండ వెంకులు, నాయకులు మర్ల నర్సిరెడ్డి, వార్డ్ నెంబర్లు కొండూరు మాధవి, మల్లికార్జున్ బత్తుల ప్రవీణ్, నూతన కమిటీ ఉపాధ్యక్షులు కొం దూరు మల్లికార్జున్,ఉపాధ్యక్షులు గోసుకొండ కృష్ణయ్య,ప్రధాన కార్యదర్శి పంతంగి గిరి, ప్రధాన కార్యదర్శి రూపని బాలరాజు,కోశాధికారి చెరుకుపల్లి రాములు, కార్యవర్గ సభ్యులు గుత్తి శంకర్,పరికుప్పల శంకర్ . చిలువేరు నరసింహ,దాడి రాజిరెడ్డి గోస్కొండ రవి, తదితరులు,పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లోకి చేరికలు

**నార్కట్ పల్లి, జూన్ 19(విజన్ ఆంధ్ర ):**



మండలంలోని మాంద్రా గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీలో కి పలువురు నాయకులు చేరారు. 9వ వార్డు మెంబర్ ఆల్దాస్ రాజు గౌడ్, మాజీ బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మిరియాల ధనుంజయ, గుండు ఉపేందర్ కాంగ్రెస్ నుండి చొల్లేటి ఉపేందర్, కుమ్మరి కుంట్ల సాయి కౌశిక్ పంగ పవన్ రాంబాబు లు చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లెబోయిన సైదులు యాదవ్ పంగ గోపి దొండ నరసింహ మేడి స్వామి మేడి రవి ఆల్దాస్ శివ కన్నెబోయిన శివరామ్ వనం రాజు కుమ్మరి కుంట్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**గట్టుప్పల్, జూన్ 19: (విజన్ ఆంధ్ర)**



గట్టుప్పల్ మండలం ధర్మాతండాకు చెందిన కరంటోత్ లింగనాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న లింగనాయక్ స్నేహితులు శుక్రవారం వారి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.2012-13 విద్యా సంవత్సరంలో సిద్ధార్థ హైస్కూల్‌లో కలిసి చదువుకున్న మిత్రులు ఒక్కటై మృతుడి కుటుంబానికి అండగా నిలిచారు. తమ స్నేహితుడి కుటుంబానికి తక్షణ అవసరాల కోసం రూ. 21,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, లింగనాయక్ తమకు ఎంతో ఆత్మీయ స్నేహితుడని, ఆయన మరణం బాధాకరమని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, భవిష్యత్తులో కూడా అన్ని విధాలుగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.స్నేహితుల ఈ సహాయానికి మృతుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కంచుకట్ల రాకేష్, కమ్మం రాజశేఖర్, అందిర్ల రవితేజ, చిలువేరు ప్రశాంత్, నల్లవెల్లి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు. స్నేహితుల మానవత్వానికి స్థానికులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**చిట్యాల జూన్ 19 (విజన్ ఆంధ్ర):**



చిట్యాల పట్టణంలోని కనకదుర్గ ఆలయ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్ ,మున్సిపల్ చైర్మన్ పందరి గీతా రమేష్ కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడటమే లక్ష్యంగా రాహుల్ గాంధీ అవిశ్రాంతంగా పోరాడుతున్నారని, పేద, మధ్యతరగతి ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుంటూ వారికి అండగా నిలవడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలోనే దేశం మళ్ళీ ప్రగతి పథంలో పయనిస్తుందని, రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఆయన ప్రధాని అయితేనే సామాన్యుడికి నిజమైన న్యాయం జరుగుతుందని, దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాలి యాదమ్మ లింగయ్య, కోనేటి ఎల్లయ్య,బొబ్బల సందీపారామిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు బెల్లి సత్తయ్య, ఇమ్రాన్ నాయకులు పార్టీ మాధవరెడ్డి దాసరి నరసింహ, జంపాల వెంకన్న,సిలువేరు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ చొరవతోనే తెలంగాణలో కులగణన..

**సూర్యాపేట, జూన్ 19 (విజన్ ఆంధ్ర):**



జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు,లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచనలతోనే దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో కులగనన జరిగిందని ప్రముఖ వైద్యులు,18 వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ రాంమ్మూర్తి యాదవ్ అన్నారు. రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు సందర్భంగా కాంగ్రెస్ మైనార్టీ నాయకులు సాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం బలిదానాలు చేసుకున్న ఘనత గాంధీ కుటుంబానికి దక్కుతుందన్నారు.రాహుల్ గాంధీ నాయకత్వంలో భారత దేశంలో కాంగ్రెస్ పార్టీ రానున్న రోజుల్లో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. లోక్ సభ ప్రతిపక్షనేతగా ప్రతి సమస్యను ప్రస్తావిస్తూ ప్రజల పక్షాన పోరాడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శనగాని రాంబాబు గౌడ్, వెంకట్ రెడ్డి,గాలి రాంరెడ్డి, ఎలుగూరి రవి, కాసిం,నిఖిల్,రమేష్,వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు,పరిసరాల పరిశుభ్రతపై అవగాహన..

**నూతనకల్, జూన్ 19 (విజన్ ఆంధ్ర)**



మండల కేంద్రంలోనీ ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీఓ సునీత ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులు,పరిసరాల పరిశుభ్రతపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీహెచ్ఓ చరణ్ నాయక్ మాట్లాడుతూ వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వృద్ధి చెంది,వాటి కాట్ల ద్వారా మలేరియా, ఫైలేరియా,మెదడు వాపు డెంగ్యూ,చికున్‌గున్యా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని తెలిపారు. అలాగే వర్షాకాలంలో తాగునీరు కలుషితం కావడం,కలుషితమైన ఆహార పదార్థాలు,ఈగలు వాలిన ఆహారాన్ని తీసుకోవడం వలన టైఫాయిడ్,నీళ్ల విరేచనాలు,బంక విరేచనాలు, కలరా వంటి వ్యాధులు సంభవించే అవకాశం ఉందని సూచించారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని,వేడి వేడి ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని,తాగునీటిని తప్పనిసరిగా కాచి వడబోసి వినియోగించాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామపంచాయతీ పరిధిలోని వాటర్ ట్యాంకులకు క్రమం తప్పకుండా క్లోరినేషన్ నిర్వహించి,సంబంధిత క్లోరినేషన్ లాగ్ బుక్ ను నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ సికిల్ సెల్ డే

**చిలుకూరు, జూన్ 19 (విజన్ ఆంధ్ర)**




చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ సికిల్ సెల్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ తప్పనిసరిగా హెచ్ పి ఎల్ సి పరీక్ష చేయించు కోవాలన్నారు. ఈ వ్యాధి జన్యుపరంగా సంక్రమిస్తుందని వంశపారంపర్యంగా వస్తుందన్నారు. ఈ వ్యాధి ఉన్నవారిలో రక్త కణాలు కొడవలి ఆకారంలో ఉంటాయని ఈ వ్యాధి తల్లిదండ్రులకు ఉన్నట్లయితే వీరిని హైదరాబాదులోని జెనెటిక్ సెంటర్కు రెఫర్ చేస్తామన్నారు. కావున ముందస్తుగా వ్యాధిని గుర్తించినట్లయితే వారికి సరైన చికిత్స అందించి టీ హబ్ ద్వారా రక్త పరీక్షలు చేయించడం జరుగుతుందన్నారు. కావున ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ డిప్యూటీ డి ఎం హెచ్ డాక్టర్ మాధవ్ కుమార్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రసిద్, పి ఓ డాక్టర్ శ్రీశైలం, మెడికల్ ఆఫీసర్ సుభాష్,ఆయుష్ డాక్టర్ సుశీల, డిపిఓ ఉమా హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీదేవి,సూపర్వైజర్స్ ఎన్ అంజయ్య గౌడ్,సిహెచ్ పద్మ ఎం పద్మ నర్సింగ్ ఆఫీసర్ రజని, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్ ఎం ఎల్ హెచ్ పి ఎస్ ల్యాబ్ టెక్నీషియన్ రామ్మోహన్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్,గర్భిణీ స్త్రీలు ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**పెన్ పహాడ్, జూన్ 19 ( విజన్ ఆంధ్ర ):**



మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది.గ్రామ సర్పంచ్ ఒగ్గు రవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెన్నగాని రాంబాబు గౌడ్ సంయుక్తంగా ఆధ్వర్యం వహించి, కార్యకర్తలతో కలిసి భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున టపాసులు, బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకోవడంతో మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఒగ్గు రవి మాట్లాడుతూ... దేశ ప్రజల కోసం, ప్రజాస్వామ్య రక్షణ కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటం ఆదర్శనీయమని కొనియాడారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయన నాయకత్వంలో దేశం ప్రగతి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ ఒగ్గు వీరయ్య, సౌజన్య మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ సైదులు, భాస్కర్, చింత జానీ, ఒగ్గు బిక్షం, జంజీరాల గోపి, యేసు రత్నం, మాజీ వార్డ్ మెంబర్ నాగయ్య, జలంధర్, సాకేత్, కృష్ణ, సూరి, చామకూరి సైదులు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా చిలుకూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన డిఎస్పీ

**చిలుకూరు, జూన్ 19 ( విజన్ ఆంధ్ర )**



సిల్క్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన కోదాడ డిఎస్పి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా ఆయన స్టేషన్లోని పలు కేసుల వివరాలు రికార్డ్స్ మెయింటెనెన్స్ తదితర అంశాలపై ఎస్సై బి హనుమ నాయక్ ను ద్వారా వివరాలను తెలుసుకొని రికార్డులను పరిశీలించారు. అదే విధంగా స్టేషన్ నూతన భవన నిర్మాణ పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఎదుట ధర్నా

**మిర్యాలగూడ, జూన్ 19,( నిజం ఆంధ్ర ):**




మిర్యాలగూడ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఎఫ్ఎస్పీ తదితర మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మల్లు గౌతమరెడ్డి, రవినాయక్ లు మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికులకు రెండో పీఆర్సీ ప్రకారం నెలకు రూ.26,000 వేతనం అమలు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్మికుల 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని, కార్మికులకు రెయిన్‌కోట్లు, సేఫ్టీ షూస్, గ్లౌజులు, మాస్కులు, బెల్టులు తదితర రక్షణ సామగ్రిని అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులందరికీ ఈఎస్ఐ, ఈపీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, కార్మికుల మరణించిన సందర్భంలో ఖర్చుల నిమిత్తం రూ.30,000 ఆర్థిక సహాయం అందించాలనికోరారు. అనారోగ్యానికి గురైన లేదా పని సమయంలో ప్రమాదాలకు గురైన కార్మికుల కుటుంబాలకు తగిన భద్రత, పరిహారం కల్పించాలని కోరారు. వేతనాలు ప్రతి నెలా సమయానికిచెల్లించాలని, బకాయి వేతనాలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికులపై వేధింపులు, వివక్షనునిలిపివేయాలని, డ్రైవర్లు, పారిశుద్ధ్య కార్మికులు తదితర సిబ్బందికి న్యాయమైన హక్కులు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ప్పటికీ వారి సమస్యలు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని, ప్రభుత్వం మరియు మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు కోరారు. లేనిపక్షంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు, ఈ ధర్నాలో మున్సిపల్ కార్మికులు, మోహన్ నాయక్, కళావతి, అబ్రహం, ఐశ్వారమ్మ, వెంకన్న, మధు,లాలు, దశ్రు, సేవ,వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లవేళలా బాధితులకి అండగా ఉంటా

**తిరుమలగిరి సాగర్, జూన్ 19 విజన్ ఆంధ్ర:**

మండల పరిధిలోని కొంపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం గాలి వాన బీబస్తం తో విద్యుత్ స్తంబాలు కూలిపోయి చెట్లు విరిగి పడి ఇండ్లపై కప్పులు రేకులు పగిలిపోయిన ఇల్లు లు ద్వాంసం అవ్వగా శుక్రవారం కొంపల్లి గ్రామంలో స్థానిక శాసన సభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి బాధితులను పరామర్శించిన తన సొంత నిధులతో రేకులు అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాక్షికంగా దెబ్బ తిన్న బాధితులకు ప్రభుత్వం నుండి పూర్తి సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు అధికారుల తో కలిసి గ్రామం అంతా కలియ తిరుగుతూ విద్యుత్ పునరుద్ధరణ కొరకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో వీరి తో పాటు మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మల పల్లి చంద్రశేఖర్ రెడ్డి వైస్ చైర్మన్ కాల్సని చంద్రశేఖర్ యాదవ్ గడ్డం సాగర్ రెడ్డి హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి యడవల్లి వల్లభ రెడ్డి స్థానిక సర్పంచ్ జంగాల సాలమ్మ రవీందర్ తిరుమలగిరి సర్పంచ్ సలహాదారు పగడాల సైదులు యాదవ్ కోడుమూరు నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

## నాణ్యతలేని సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలపై విచారణ చేపట్టాలి..

### కొట్టుకుపోయిన డ్రైన్లు పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

**మిర్యాలగూడ, జూన్ 19 ( విజన్ ఆంధ్ర ):**



మిర్యాలగూడ పట్టణంలో ఇటీవల చేపట్టిన నాణ్యతలేని సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పనులపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు చేపట్టాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని 10వ వార్డు,48 వార్డులలో ఇటీవల నిర్మించగా,తేలికపాటి వర్షానికి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇలియాస్ ఖాన్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, పద్మ శెట్టి కోటేశ్వరరావు, గంగుల బిక్షం తదితరుల ఆధ్వర్యంలో పరిశీలించారు. రవీంద్ర నగర్ లో సుమారు 30 లక్షల వ్యయంతో, 48వ వార్డులో 16 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టిన సిసి రోడ్లు,డ్రైనేజీల నిర్మాణం పనులు కొద్ది రోజులకే తేలికపాటి వర్షానికి కొట్టుకుపోవడం నాణ్యతలేని పనులకు నిదర్శనం అన్నారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం పర్యవేక్షణ లోపం వల్లనే ఇలా జరిగిందన్నారు. నిర్మాణాలను కనీస నాణ్యత ప్రమాణాలు పాటించలేదని, ఇసుక, సిమెంటు, వాడకుండా డస్ట్ తో నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. నాణ్యతలేని నిర్మాణాల కారణంగా మున్సిపాలిటీకి నష్టం వాటిల్లడమే కాకుండా, ప్రజలకు ఇబ్బందికర పరిస్థితి ఎదురయ్యాయి అన్నారు. నాణ్యతలేని ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని, లైసెన్స్ రద్దు చేయాలని కోరారు . పనులపై విజిలెన్స్ విచారణకు సిఫారసు చేయాలని డిమాండ్ చేశారు. ఇకనైనా పనులు సక్రమంగా చేపట్టకపోతే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## భావితరాల కోసం వృక్ష సంపద పెంచుదాం

**చిట్యాల జూన్ 19 (విజన్ ఆంధ్ర):**



చిట్యాల మండలం నేరడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా జరిగింది.వన మహోత్సవ కార్యక్రమం లో అగ్రికల్చర్ జెడి ప్రత్యేక అధికారి వినోద్ కుమార్ పాల్గొని మొక్కలను నాటారు. అనంతరం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ముఖ్యంగా విద్యార్థులు పర్యావరణంపై అవగాహన పెంచుకోవాలని అన్నారు.మొక్కలు నాటడం వల్ల భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని,ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని, ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతూ వారి ప్రతిభ పాటవలపై పలు ప్రశ్నలు స్పందించడం జరిగింది.చదువులో ఒక భవిష్యత్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని దాని ప్రకారం ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో మనోహర్, ఏపీఓ కొటేష్,ఆర్డబ్ల్యుసి ఎఈ సత్యం, పంచాయతీరాజ్ ఏఈ సందీప్ రెడ్డి,ఐసిడిఎస్ సూపర్వైజర్ నకరికంటి సునీత,సర్పంచ్ మిర్యాల వెంకటేశం,ఉప సర్పంచ్ మిర్యాల మహేందర్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిక్షం రెడ్డి,నాయకులుగుడిపాటి లక్ష్మీనరసింహ,దుబ్బాక రజనీకాంత్ రెడ్డి,సిరగోని కృష్ణయ్యా,రాములు మానస,కందగట్ల గణేష్,వడ్డగాని రాధ ఇంచార్జ్ సెక్రటరీ సరిత,కారోబార్ ముషం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## నూనెగూడెం కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గన్న సురేందర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక





## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

**గుండాల, జూన్ 19 (విజన్ ఆంధ్ర):**

గుండాల మండలంలోని నూనెగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నూతన అధ్యక్షుడిగా గన్న సురేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ శాఖ ఉపాధ్యక్షుడిగా బుసిగంపల రమేష్, ప్రధాన కార్యదర్శిగా అండం రాజశేఖర్ రెడ్డి ఎన్నిక కాగా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జిట్టా అనిల్, ఉపాధ్యక్షుడిగా బండి నవీన్, సోషల్ మీడియా కన్వీనర్‌గా గన్న మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బండి హరీష్ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంలో కొత్త కమిటీ కీలక పాత్ర పోషిస్తుందని అభిప్రాయపడ్డారు.అనంతరం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, యువతకు అవకాశాల కల్పన కోసం రాహుల్ గాంధీ చేస్తున్న కృషి దేశానికి ఆదర్శమని కొనియాడారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇమ్మడి దశరథ గుప్తా మాట్లాడుతూ, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన అధ్యక్షుడు గన్న సురేందర్ రెడ్డి నాయకత్వంలో నూనెగూడెంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు పొడిచేటి వెంకన్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ రెడ్డి, గుండాల గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నెపర్తి యాదగిరి, గుండాల సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య, నూనెగూడెం సర్పంచ్ మద్దెపురం కొండమ్మ-పరశురాములు, రామారం సర్పంచ్ మచ్చ నాగిరెడ్డి, బండకొత్తపల్లి సర్పంచ్ గద్వాల్ ఉపేందర్, నూనెగూడెం ఉపసర్పంచ్ ప్రశాంత్ రెడ్డితో పాటు పలువురు నాయకులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

## ప్రైవేట్ పాఠశాలల దోపిడీపై చర్యలు తీసుకోవాలి

**పెన్ పహాడ్, జూన్ 19 ( విజన్ ఆంధ్ర )**



పాఠశాలల్లో వస్తువులు, పాఠ్యపుస్తకాలు, యూనిఫారాల పేరుతో ప్రైవేట్ యాజమాన్యాలు చేస్తున్న అదనపు వసూళ్ల దోపిడీని అరికట్టాలని రాష్ట్ర విద్యార్థి సేన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి శోభన్ బాబు గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఆయన అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలోని పలు ప్రై వేట్ విద్యాసంస్థలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, తల్లిదండ్రులపై మోయలేని ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ నియమ నిబంధనలను బేఖాతరు చేస్తూ ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సూర్యాపేట జిల్లాలో ఎక్కడైనా సరే అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను వేధింపులకు గురిచేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యార్థి సేన పరిషత్ నాయకులు,పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..

**నూతనకల్, జూన్ 19 (విజన్ ఆంధ్ర)**



కాంగ్రెస్ పార్టీ ఎంపీ,అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచులు గుగులోత్ కృష్ణ నాయక్,జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్,గుగులోత్ శీను లు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం,యువత, రైతుల సంక్షేమ కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వం దేశంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ఎంతగానో దోహద పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు నకిరకంటి వెంకన్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, పాల్వాయి నాగరాజు,బొడ్డుపల్లి అంజయ్య,లింగాల రామచంద్రయ్య,బోల్క సైదులు, బంటు బద్రి,ఇమ్మారెడ్డి మహేష్ రెడ్డి,చురుకంటి చంద్రారెడ్డి,మధు, శ్రీనాథ్,నాగలింగం,కొరివి గంగయ్య,మూడ్ మోహన్ నాయక్,కారింగుల రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనునిత్యం ప్రజా సేవలో బుసిరెడ్డి పాండు రంగారెడ్డి

**తిరుమలగిరి సాగర్ జూన్ 19,విజన్ ఆంధ్ర :**



అనునిత్యం పేద ప్రజలకి అందు బాటులో ఉండి వారి కష్టాల్లలో తోడుగా ఉంటాను అన్నారు గురువారం సాయంత్రం కొంపల్లి గ్రామంలో గాలి,వాన భీభత్సం సృష్టించి ఎంతోమంది ఇళ్ళ పై వున్న రేకులు,మట్టి గోడలు మరియు గుడిసెలు కూలిపోవడం జరిగింది....విషయం తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండు రంగారెడ్డి తన సొంత గ్రామం కొంపల్లి లో ఇలా జరగడం అని అన్నారు శుక్రవారం స్వయానా ఆ కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.వీరితో పాటు ఈ కార్యక్రమంలో కొంపల్లి ఉప సర్పంచ్ గాలి నరేందర్ రెడ్డి,శ్రీరాంపల్లి ఉప సర్పంచ్ గజ్జల శివారెడ్డి,వార్డు మెంబర్ పోలోజు రమేష్ చారి,తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ రెడ్డి,తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, మాజీ సొసైటీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి,షేక్ ముస్తాఫ, అలుగుబెల్లి ఆదిరెడ్డి,చిట్టి ప్రవీణ్ (కాశీ),గజ్జల నాగార్జున రెడ్డి, షేక్ అబ్దుల్ కరీం,ఇస్రం లింగస్వామి,కోడుమూరు వెంకటరెడ్డి,సైదిరెడ్డి,యాదవుల సంఘం మండల అధ్యక్షులు వెంకన్న యాదవ్,నితిన్,బిపిఆర్ వైడిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్ మరియు కొంపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కందుల దివ్యను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

**చండూరు, జూన్ 19 (విజన్ ఆంధ్ర )**

మార్చి 2026 పదవ తరగతి ఫలితాల్లో 579 మార్కులు సాధించిన గాంధీజీ స్కూల్ విద్యార్థిని కందుల దివ్య ను తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు ప్రశంసా పత్రం అందించి, అభినందించారు. పేద కుటుంబంలో జన్మించిన కందుల దివ్య జి.యడవల్లి గ్రామం నుండి ప్రతిరోజు చండూరు రావడానికి ఇబ్బంది పడి, చండూరులోని షెడ్యూలు కులముల అభివృద్ధి శాఖ వారి బాలికల వసతి గృహంలో సీటును పొంది అక్కడే ఉంటూ గాంధీజీ పాఠశాలలో చదువుకుంది. ఈ సంవత్సరం మార్చి నెలలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 579 మార్కులతో ఉత్తమ ఫలితాన్ని సాధించింది. బాలికల వసతి గృహంలో ఉంటూ నల్లగొండ జిల్లాలోనే అత్యధిక మార్కులు సాధించినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం నాడు లాల్ బహదూర్ స్టేడియం నందు ప్రశంసా పత్రం అందుకుందని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, చండూరు మున్సి



పాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,హాస్టల్ వార్డెన్ రమ్యశ్రీ తెలి పారు. కందుల దివ్య ను అతని తల్లిదండ్రులను తోటి స్నేహితులు, ఉపా ధ్యాయులు అభినందించి, దివ్య ఉన్నత స్థానంలో ఉండాలని ఆశించారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**మునగాల, జూన్19 (విజన్ ఆంధ్ర)**



కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని బరాఖత్ గూడెంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డీసీసీ ప్రధాన కార్యదర్శి కాలే సామేలు ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీసీసీ ప్రధాన కార్యదర్శి కాలే సామేలు మాట్లాడుతూ, దేశ ప్రజల సంక్షేమం కోసం రాహుల్ గాంధీ చేస్తున్న కృషి ఆదర్శప్రాయమని కొనియాడారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు, సామాజిక న్యాయం అందించేందుకు రాహుల్ గాంధీ నిబద్ధతతో ముందుకు సాగుతున్నారని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రధానిగా చూడాలనేది ప్రజల ఆకాంక్ష అని, భవిష్యత్తులో ఇది సాకారం అవుతుందని తెలిపారు.యువత ముందుకు వచ్చి ఆయన ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఓరుగంటి రవి, మోహన్ రెడ్డి, వీరాచారి, శ్రీనివాస్ రెడ్డి, బోలెద్దూ వెంకన్న, శ్రీనివాస్, రామారావు, జిల్లేపల్లి రమేష్, ఇమామ్, యూసఫ్, పలువురు గ్రామ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివి విజేతలుగా ఎదగాలి

**మిర్యాలగూడ, జూన్ 19 (విజన్ ఆంధ్ర)**



విద్యార్థులు ఇష్టంతో చదువుకుంటూ ఉన్నత స్థానాలను అధిరోహించాలని అవాంతరాలు ఎన్ని ఎదురైనా వాటిని ఇష్టంగా భరించి విజేతలుగా ఎదగాలని చెర్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు చెరి పల్లి అశ్విన్ తెలిపారు. శుక్రవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలోని శ్రీ సరస్వతి శిశు మందిరం లో చదువుకుంటున్న 200 మంది విద్యార్థులకు రూ. 80 వేలు విలువ చేసే 15 వందల నోటు పుస్తకాలను అందించి మాట్లాడారు. భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను ఉన్నతమైన ఆశయాలు కల పౌరులుగా తీర్చిదిద్దే సరస్వతీ శిశు మందిరాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో తమ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే గట్టుప్పల్. కంది పాఠశాలలకు సైతం సుమారు 4వేల నోటు పుస్తకాలను అందించామన్నారు. ప్రతి ఏడాది తమ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలతో పాటు సరస్వతి శిశు మందిరాలను సైతం అభివృద్ధిలోకి తీసుకొచ్చేందుకు చేయూతనిస్తామన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెన్నూరి రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దాతలు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకొని చక్కగా చదువుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో చెర్రీ ఫౌండేషన్ సభ్యులు నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి నాలుగవ వార్షికోత్సవం

**రామన్నపేట, జూన్ 19 (విజన్ ఆంధ్ర )**



గ్రామం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం ఆకాంక్షించారు. శుక్రవారం మండలంలో నిమునిపంపుల గ్రామంలో బొడ్రాయి4వ వార్షికోత్సవ సందర్భంగా బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రజలంతా బొడ్రాయికి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బోడ్డుపల్లి వేంకటేశం మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురవాలని. పంటలు బాగా పండాలని, ప్రజలు శాంతి సామరస్యాలతో వెలగాలని ఆకాంక్షించారు. శ్రీనివాస్ శర్మ అర్చకత్వం నిర్వహించారు. అనంతరం భక్తులకు పులిహోర, పాయసం ప్రసాదంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ తాళ్ళ క్రాంతి కుమార్,గ్రామ పెద్దలు మామిడి పద్మా రెడ్డి, మాజీ సర్పంచులు కూనూరు రాములమ్మ రవికుమార్, కట్ట యాదయ్య,మామిండ్ల శేషాద్రి, ఉయ్యాల లక్ష్మి నర్సు,మన్నెం పద్మారెడ్డి,బూడిద నర్మద, యాదాసు శారద, నీల రజిత,మామిడి అంజిరెడ్డి, పాండు రెడ్డి, తాళ్లపల్లి జితేందర్, మన్నెం పద్మా రెడ్డి,తొలుపునూరి చంద్ర శేఖర్,మామిళ్ల కుమారస్వామి,మేక మల్లారెడ్డి, ఉడతల శ్రీనివాస్,తాళ్ళ వెంకటేశం,బూడిది మారయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా పున్న జగన్ మోహన్

**రామన్నపేట, జూన్ 19 (విజన్ ఆంధ్ర )**



రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పున్న జగన్ మోహన్‌ను నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఉత్తర్వులు జారీ చేసింది.టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, బీర్ల ఐలయ్య ఈ నియామకాన్ని ఆమోదించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు.పార్టీని గ్రామీణ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, నూతన అధ్యక్షుడు పున్న జగన్ మోహన్‌కు పార్టీ నాయకత్వం సూచించింది. ఈ నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డికి, జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డిలకుపున్న జగన్ మోహన్ కృతజ్ఞతలు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు అందరూ భాగస్వాములు కావాలి

## ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**రామన్నపేట, జూన్19 (విజన్ ఆంధ్ర )**



పర్యావరణ పరిరక్షణకు అందరూ భాగస్వాములు కావాలనీ ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు.శుక్రవారం వన మహోత్సవం భాగంగా రామన్నపేట మండల కేంద్రంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వా ములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మొక్కలు మానవ మనుగడకు మూలమని, ఆయన తెలియ జేశారు. ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మొక్కలు నాటడం మాత్రమే కాదు వాటి సంరక్షించడం కూడా ఎంతో ముఖ్యమని, ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, ఎమ్మెల్యే వేముల వీరేశం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ చేసి విద్యార్థికి ఎల్లప్పుడు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. విద్యార్థులు మంచి లక్ష్యాలతో ముందుకు సాగి నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. యువత సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని సేవాభావంతో ముందుకు రావాలని, ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు . ఈకార్యక్రమంలో తహసిల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి, ఎంపీడీవో ఆవుల రాములు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పున్న జగన్మోహన్, జిల్లా డిసిసి కార్యదర్శి కొత్తపల్లి అబ్రహం కుమార్, వలిగొండ రామన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, స్థానిక సర్పంచ్ గరిక సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, మండల యువజన అధ్యక్షులు బట్టే సంతోష్ కుమార్, సాల్వేర్ అశోక్, గుత్తా నర్సిరెడ్డి, ఎండి రెహాన్, బొడ్డు సురేందర్రావు, జెల్ల వెంకటేష్, రామిని రమేష్, వనం చంద్రశేఖర్, కోట సుధాకర్, ఎండి అక్రమ్,మోటె రమేష్, మోటే మహేష్, కొమ్ము శేఖర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై బిజెపి సదస్సు

**రామన్నపేట, జూన్ 19 (విజన్ ఆంధ్ర )**



మండలంలో నిఇంద్రపాలనగరం గ్రామంలో గౌరవ భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ 12 సంవత్సరాల కాలం పూర్తిచేసిన సందర్భంగా జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లపు దుర్గయ్య అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రుద్రవరం లింగస్వామి, నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య, బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు, గత 12 సంవత్సరాలలో నరేంద్ర మోడీ ఎన్నో సంక్షేమ పథకాలు భారతదేశంలో అట్టడుగు వర్గాల వరకు సంక్షేమ పథకాలు చేరవేయాలని, లక్ష్యంతో పనిచేస్తు న్నారు. అలాగే భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా తీర్చిదిద్దుతున్నారని, అన్నారు.ఈరోజు గ్రామపంచాయతీలలో చూసుకున్నట్లయితే నరేంద్ర మోడీ ప్రభుత్వం పంపిస్తున్నటువంటి డబ్బులతోటే గ్రామపంచాయలు నడవడం జరుగుతున్నదని, గ్రామాలలో ఏ ఒక్క పని అయినా నరేంద్ర మోడీ ప్రభుత్వం నిధుల తోటే నడుస్తున్నదని, అలాగే దేశంలో మౌలిక వసతుల విషయంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, రవాణా వ్యవస్థ అలాగే రక్షణ విషయాలలో రాజీలేకుండా పనిచేస్తూ అవినీతి రహిత పాలన అందిస్తుందాని, భారతదేశాన్ని అగ్రగామి దేశాల సరసన నిలిపిన చరిత్ర నరేంద్ర మోడీ అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రేపాక పారిజాత, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు శివగల మల్లయ్య, ఎమ్మార్పీ జిల్లా నాయకులు గుడిగంట రామలింగం, నర్సోజు చంద్రయ్య, భువనగిరి మధు, శంకర్,సైదులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.